రైతు రుణమాఫీపై సంబరాలు


కొల్లాపూర్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కొల్లాపూర్: సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీని ప్రకటించిన సందర్భంగా పట్టణంలోని రైతువేదిక ప్రాంగణంలో శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, బీఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మహిమూదాబేగం, సింగిల్‌విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, నాయకులు నరేందర్‌రెడ్డి, గాలి యాదవ్, బండల వెంకటస్వామి, కాటం జంబులయ్య, డాక్టర్ రాముడుయాదవ్, గోపాలమల్లయ్య, కోండ్ర బిచ్చయ్య, శ్రీనివాసులు ఉన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని తాడూరులో బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కృష్ణయ్య, బాలరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్‌లో సీఎం చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేసి సీఎం కేసీఆర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతు సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షుడు సురేష్‌గౌడ్, రుక్మద్దీన్, తిరుపతమ్మ, వెంకటయ్య, భీరయ్య, చంద్రయ్య, జంగయ్య, పరుశరాముడు, చిన్నాగౌడ్ తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యార రమేష్, శేఖర్, చింత సత్తి, మశన్న, పర్వతాలు, యార బాలస్వామి, అనుపటి శ్రీనివాసులు, అర్జునయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



వెల్దండ: మండలంలోని గుండాల వద్ద ఉన్న ఏకలవ్య పాఠశాలల్లో శుక్రవారం కల్వకుర్తి అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రతలు, నివారణ చర్యలపై వివరించారు. అలాగే అకస్మాత్తుగా గుండెపోటు వస్తే సీపీఆర్ ఎలా చేయాలో తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరస్వతి, అగ్నిమాపక అధికారి దేవేందర్‌రెడ్డి, సిబ్బంది చంద్రశేఖర్, సాయిబాబా, శ్రీనివాస్, రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి

కొల్లాపూర్: దళిత సర్పంచ్ మషన్నపై అకారణంగా దాడి చేసిన ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎరమోని యాదగిరి మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా నేత కాటమోని తిరుపతమ్మ గౌడ్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాముమాదిగ, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకులు రాందాసు పాల్గొన్నారు.

పంటల వివరాల నమోదు

ఊర్కొండ: మండలంలోని అన్ని గ్రామాల రైతులు పంటల వివరాలు నమోదు చేసుకోవాలని ఏఈఓ ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జగబోయిన్‌పల్లి, బొమ్మరాశిపల్లిలో పంటల నమోదు చేశారు. పంటల వివరాల నమోదుకు ఆగస్టు 15వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు.

క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి కృషి

చారకొండ: క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీడీఓ జయసుధ అన్నారు. శుక్రవారం మండలంలోని శాంతిగూడెంలో పల్లె ప్రగతి పనులను ఆమె పరిశీలించారు. క్రీడా ప్రాంగణ స్థలాన్ని సర్పంచ్ శ్రీనుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

పశుపోషణపై ప్రత్యేక దృష్టి

వెల్దండ: పశుపోషణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మండల పశు వైద్యాధికారి శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బైరాపూర్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నుంచి పశువులను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దార్ల కుమార్, ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, సిబ్బంది నరేష్‌రెడ్డి, నర్సింహ్మా, బాలు, ఉన్నారు.

రికార్డుల తనిఖీ

ఉప్పునుంతల: గ్రామ పంచాయతీ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఈరట్వానిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీఓ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ అదేవిధంగా క్రీడా ప్రాంగణం, నర్సరీని పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి కళావతి, ఈజీఎస్ ఏపీఓ సుదర్శన్‌గౌడ్, టీఏ సింగోటం, ఫీల్డ్ అసిస్టెంట్ రాము పాల్గొన్నారు.

చీరల పంపిణీ

పెంట్లవెల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధుసూదన్ సాయి 44వ జన్మదినం సందర్భంగా వంట కార్మికులకు డీఈఓ గోవిందరాజులు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వాణి, అర్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంల ముందస్తు అరెస్టు



కొల్లాపూర్: పీహెచ్‌సీల పరిధిలో పనిచేస్తున్న రెండో ఏఎన్‌ఎంలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడి చేపట్టిన నేపథ్యంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో మంజుల, నిర్మల, వసుంధర తదితరులున్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: సెకండ్ ఏఎన్‌ఎం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం సరికాదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. శుక్రవారం వరంగల్‌లో ఏఎన్‌ఎంలను అరెస్టు చేయడాన్ని ఖండించారు. తోట రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం


అచ్చంపేటలో పాల్గొన్న కౌన్సిలర్ రమేష్‌రావు

నాగర్‌కర్నూల్ క్రైం: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ కీర్తన అన్నారు. జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గుడి సమీపంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఏఎన్‌ఎం సరస్వతి ఆషాలు నర్మద, లక్ష్మీ, చంద్రకళ, శ్రీదేవి పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని అచ్చంపేట సీడీపీఓ దమయంతి అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంతో పాటు హాజీపూర్ సెక్టార్‌లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ముర్రుపాల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్‌రావు, సూపర్‌వైజర్లు రాజేంద్ర, విజయమనెమ్మ, టీచర్లు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని వేముకల్లులో అంగన్‌వాడీ టీచర్ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

బల్మూర్: మండలంలోని గట్టుతుమ్మెన్‌లో వైఎస్ ఎంపీపీ నారాయణ తల్లిపాల విశిష్టతను వివరించారు. పిల్లల ఆరోగ్య సంరక్షణకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజ్, సూపర్‌వైజర్ నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: తల్లిపాలే బిడ్డకు ఔషధంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అమృతమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని ఫిరట్వానిపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివుడు, పాఠశాల ఉపాధ్యాయురాలు నర్మద, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆయా అలివేలు, ఆశా వర్కర్ విజయ, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

మన్ననూర్: శిశువు జన్మించిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సువర్ణ తెలిపారు. శుక్రవారం అమ్రాబాద్ మండలం వెంకటేశ్వర్లబావి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాలలో ఆమె మాట్లాడారు. సర్పంచ్ పద్మ, కార్యదర్శి దేశు, బాలకృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం



మన్ననూర్: రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డీటీ) ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులను సీబీఎం ట్రస్టు చైర్మన్, అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ ఘనంగా సన్మానించారు. శుక్రవారం హాత్‌సే హాత్ జోడో ప్రచారంలో భాగంగా మన్ననూర్‌లో ఆమె పర్యటించారు. ఈ క్రమంలో గ్రామంలో ప్రత్యేకించి అటవీ ప్రాంతంలోని ఆదివాసీ చెంచులకు వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు పదేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఆర్డీటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సైపుల్లాఖాన్‌ను ఘనంగా సన్మానించారు. ఆర్థికంగా వెనుకబడిన నల్లమల ప్రాంత ప్రజలకు వైద్యాధికారులు చేస్తున్న సేవలు ప్రశంశనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ రహీం, మాజీ వైస్ ఎంపీపీ సంబుశోభ, మండల అధ్యక్షుడు బుచ్చయ్య, నాయకులు వెంకటరమణ, హిర్యా నాయక్, శివాజీ, సుజాత, తుల్సిరాం, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం



కల్వకుర్తి: సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన అశోక్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు బాధిత కుటుంబసభ్యులకు చెక్కును అందజేశారు. అదేవిధంగా ఆస్పత్రిలో తుర్కలపల్లికి చెందిన మొగులయ్యను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఆనంద్, షానావాజ్‌ఖాన్, సురేందర్‌రెడ్డి, శశికుమార్ గౌడ్ తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో శుక్రవారం ఎస్‌ఐ సురేష్ ఆదేశాల మేరకు ఏఎస్‌ఐ చంద్రయ్య సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పలు సామాజిక అంశాలను వివరించారు. అనుమానితులు సంచరిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజేష్, విష్ణు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ బోల్తా

తాడూరు: మండలంలోని సిర్సవాడలో పాఠశాల భవన నిర్మాణానికి నీటిని తరలించే వాటర్ ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం పంచాయతీ అధికారులు బోల్తా పడిన ట్యాంకర్‌ను సరిచేశారు.

స్ప్రే పంపుల పంపిణీ



పెద్దకొత్తపల్లి: మండలంలోని యాపట్లలో అచ్చంపేట వ్యవసాయం ఏరియా టీం లీడర్ సిద్ధయ్య 10 స్ప్రే పంపులను మహిళా రైతులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ ద్వారా రైతులకు సబ్సిడీపై స్ప్రింక్లర్లు, పైపులు, గేదెలు, తదితర పరికరాలు, వస్తువులను అందజేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సురేష్, నీలమ్మ పాల్గొన్నారు.

కేసు నమోదు

ఉప్పునుంతల: మండల కేంద్రంలో పొలం గెట్టు విషయంలో గురువారం మధనాగుల మల్లయ్యను దాయదులైన మధనాగుల తిర్పతయ్య, యాదయ్య, మహేష్‌లు దూషించి దాడి చేశారు. శుక్రవారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గురుస్వామి తెలిపారు.

డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని వినతి


తెలకపల్లిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తెలకపల్లి: ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు కూలిన బాధితులకు డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని బీఎస్పీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలోని నయాబ్ తహసీల్దార్ లక్ష్మణ్‌కు నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. గోలగుండంలో ఇళ్లు కూలి పేదలు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శివశంకర్, మల్లేష్, బాలనాగయ్య, సుల్తాన్, విష్ణువర్దన్, బాలరాజు, రాంచందర్, దశరథం, రామస్వామి, గోపాల్,రాజేశ్ పాల్గొన్నారు.

ఆక్రమణలపై విచారణ చేయాలని..

కొల్లాపూర్: కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై విచారణ చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు సాయికృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ శివ శ్రీనివాస్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని అమరగిరి వెళ్లే దారిలో సర్వే నం.30లో, వరిదేల స్మశాన వాటిక సమీపంలోని సర్వే నం.260, 261లో వరిదేల చెరువు కట్ట సమీపంలోని అలుగు స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనుచరులు కబ్జాలు పాల్పడ్డారని వివరించారు.

జగన్మోహన్‌రావు, గంగం మల్లేష్‌యాదవ్, కాశీపురం మహేష్, భరత్‌యాదవ్ తదితరులున్నారు.

బీటీరోడ్డు కోసం..

వెల్దండ: మండలంలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి బీటి రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం గ్రామస్తులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు విన్నవించారు. శుక్రవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. డొంగరోడ్డు నుంచి తిమ్మినోనిపల్లి గ్రామానికి బీటీరోడ్డు మంజూరు చేయాలని కోరారు. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుత్తి వెంకటయ్యయాదవ్, గ్రామస్తులు ప్రశాంత్‌రెడ్డి, రాజు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు ఉప్పల ట్రస్ట్ చేయూత



కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాలలో ఇళ్ల నిర్మాణాలకు కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముందుకొచ్చారు. పేదల దయనీయ స్థితిని చూసి ఆయన చలించి ఆరుగురికి ఇళ్లు నిర్మించేందుకు చేయూతనిచ్చారు. గ్రామంలోని పెంటయ్య, లక్ష్మయ్య, కృష్ణయ్య, సుల్తాన్, నిరంజన్, మౌలానాబీలకు ఉప్పల వెంకటేశ్ సమకూర్చిన ఇంటి నిర్మాణ సామగ్రిని ట్రస్ట్ సభ్యులు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సురేష్ మోదీ, బాలకి ష్టయ్య గౌడ్, రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం టెండర్లు రద్దు చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుంచి నిర్వహించనున్న మద్యం దుకాణాల టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని వికలాంగుల సంఘం జిల్లా కార్యదర్శి బాలీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం టెండర్లలో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. వికలాంగుల రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

అమ్రాబాద్: పదర మండలం మద్దిమడుగు, ఇప్పలపల్లి, ఉడిమిళ్ల, చిట్లంకుంట, వంకేశ్వరం తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో శుక్రవారం పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ సభ్యత్వ నమోదు చేయించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బిచ్యానాయక్, కే లాల్‌సింగ్ పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలి

తెలకపల్లి: గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి ఎస్‌ఎఫ్‌ఐ సమరభేరి సైకిల్ యాత్ర శుక్రవారం చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా జ్యోతి రావుపూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు గడిచినా గురుకుల పాఠశాలకు పక్కా భవనం లేకపోవడం దారుణమన్నారు. పాఠశాలలు ప్రారంభించి రెండు నెలలు కావొస్తున్నా పుస్తకాలు పంపిణీ చేయకపోతే విద్యార్థులు ఎలా చదువుతారని ప్రశ్నించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, రామకృష్ణ, నాగరాజు, సంతోష్, వంశీ, గోవర్ధన్, పవన్, శివ పాల్గొన్నారు.

పశువైద్య సేవలు అందించాలి

చారకొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో పశువైద్య సేవలు అందించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని పశువైద్య కార్యాలయంలో అధికారికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. పశువులు, జీవాలకు వైద్యం అందడంలేదని వివరించారు. బాల్‌రాం గౌడ్, నాయకులు శంకర్ గౌడ్, వెంకట్ రెడ్డి. యూత్ ప్రసిడెంట్ గణేష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు సహించం



కల్వకుర్తిరూరల్: ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను కించపరుస్తూ అసత్య ప్రచారాలు చేస్తే సహించమని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు లాలు యాదవ్, పెద్దయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే టికెట్ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి ఆశించడం సరికాదన్నారు. రుక్కయ్య యాదవ్, తిరుపతయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, ప్రదీప్ యాదవ్, గుండాలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల నిరసన


కల్వకుర్తిలో మాట్లాడుతున్న నర్సింహ

కల్వకుర్తిరూరల్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నర్సింహ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, దుర్గా ప్రసాద్, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 30వ రోజు శుక్రవారం మండల కేంద్రంలో కొనసాగింది. ఆశా వర్కర్ల జిల్లా నాయకురాలు శివలీల కార్మికులకు సంఘీభావం తెలిపారు. చెన్నమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, శ్రీనివాసులు, చిట్టెమ్మ, కృష్ణయ్య, చంద్రయ్య, లక్ష్మీ, చెన్నమ్మ, పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మద్దతు ప్రకటించారు. పర్వతాలు, రామయ్య, గీత, బత్తుల వేంకటేశ్వర్లు, రాములు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండ: పంచాయతీ కార్మికులు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. పరశురాం, బాలస్వామి, సంజన్న, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగింది. మహేష్, వెంకటయ్య, బాలమైసమ్మ, అక్కమ్మ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అవినీతి పాలనను సాగనంపుదాం


కాంగ్రెస్‌లో చేరుతున్న మన్నెవారిపల్లికి చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు

అచ్చంపేట రూరల్: రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలుపుదామని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండలంలోని మన్నెవారిపల్లికి చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు సర్పంచ్ నిరంజన్ సమక్షంలో 15 మంది కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు గురునాయక్, రమేష్, మహేష్ పాల్గొన్నారు.

కందనూలు: రైతుల ఓట్ల కోసమే సీఎం కేసీఆర్ రుణమాఫీ డ్రామా ఆడుతున్నాడని డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రకటించిన రుణమాఫీకి సరైన విధివిధానాలు లేవని విమర్శించారు. కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు హబీబ్, శ్రీనివాస్ రెడ్డి, రోహిణి, సుమిత్ర, శ్రీను, రాము పాల్గొన్నారు.

బల్మూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వరంగల్ డిక్లరేషన్ కరపత్రాల పంపిణీ చేశారు. రామాజిపల్లి, తుమ్మెన్‌పేట గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ హాజరై ప్రచారం చేశారు. రాష్ట్ర నాయకుడు రాజేందర్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

కందనూలు: కాంగ్రెస్ నేత రాహూల్ గాంధీకి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు పటాకులు సంబురాలు చేసుకున్నారు. మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి నివాసం నుంచి ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు నాగం శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అర్థం రవి, పాండు, నిజాం, సురేంద్ర, పాల్గొన్నారు.

కొల్లాపూర్: కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించడంపై ఆ పార్టీ నాయకులు పట్టణంలో సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో పటాకులు కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. నాయకులు రంగినేని జగదీశ్వరుడు, రాముయాదవ్, కాంతారావు, పరశురామ్‌నాయుడు, వెంకటస్వామి తదితరులున్నారు.

వ్యక్తిగత శుభ్రతతో రోగాలు దూరం

తెలకపల్లి: వ్యక్తిగత శుభ్రతతో రోగాలు దూరం అవుతాయని డాక్టర్ భానుప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏ సబ్‌సెంటర్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్య బృందం రోగులకు పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ స్వాతి, ఎస్‌ఎన్‌ఓ దశరథం, ఎంపీహెచ్‌ఈఓ ఫసియోద్దీన్, వీర్‌పాల్, ఏఎస్‌ఎం అలివేల, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోపూజ

కందనూలు: జిల్లా కేంద్ర సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా జ్ఞాన సరస్వతి దేవాలయంలో అధిక శ్రావణ మాసం పురస్కరించుకొని శుక్రవారం సామూహిక కుంకుమార్చన, లలిత సహస్ర పారాయణం, గోపూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు పెంటమరాజ్ నవీన్ కుమార్, మహిళా కన్వీనర్ దొడ్ల ఇందుమతి ఈశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఆకార విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, రమాదేవి, సునీత, భూపాల్ రెడ్డి, సత్య సాయి భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల అభివృద్ధికి ప్రణాళిక



అచ్చంపేట రూరల్: మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తామని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులను పరిశీలించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరిరాజు, కౌన్సిలర్లు సోమ్లానాయక్, శివ, సిబ్బంది పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల విడుదల

నాగర్‌కర్నూల్‌రూరల్: ఈ నెల 9, 10వ తేదీల్లో నిర్వహించనున్న మహాధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా నాయకుడు మారేడు శివశంకర్ విడుదల చేశారు. సురేష్, నాయకులు తప్పెట కిరణ్, బండి లక్ష్మీపతి, చిన్నపాగ శ్రీనివాసులు, శ్రీశైలం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు అవార్డులు

కొల్లాపూర్: కొల్లాపూర్ ఆర్టీసీ డిపోలో మెరుగైన సేవలు అందించిన ఒడుకు పలువురు అవార్డులు అందుకున్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ డిపోలో ప్రగతి చక్రం త్రైమాసిక పురస్కారాలు అందించారు. అందులో కొల్లాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ జ్ఞానేశ్వర్, కండక్టర్ రాములు, అద్దె బస్సు డ్రైవర్ రాముడుకు ఈడీ పురుషోత్తం అవార్డులు పంపిణీ చేసి అభినందించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజేశ్వర్ సిబ్బంది ఉన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



కోడేరు: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని డీఆర్‌డీఓ నర్సింగరావు అన్నారు. శుక్రవారం మండలంలోని బావాయిపల్లి మెగా కంపెనీలో పెంచుతున్న వన సంపద మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 8 ఎకరాల్లో మామిడి, జామ, నేరేడు, చింత, ఉసిరి, తదితర మొక్కలను పెంచుతున్నామన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ మంజుల, ఈసీ సరిత, కాశీరెడ్డి, నాగయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్గొండలో ఈజీఎస్ రిజిష్టర్లు, మధ్యాహ్న భోజనం, పల్లె దవాఖాన పనితీరు, పంచాయతీ నిర్మాణ పనులను పరిశీలించారు. సర్పంచ్ కూన కుర్వమ్మ, ఎంపీటీసీ ఈర్ల సరోజనమ్మ, కార్యదర్శి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సేవలు ప్రారంభం

దోమలపెంట: మండలానికి చెందిన కటకం వెంకటేష్ తల్లి కె.రాములమ్మ జ్ఞాపకార్థం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దోమలపెంటలో ఉచితంగా అంబులెన్స్ సేవలను శుక్రవారం ప్రారంభించారు. స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని దాత కటకం వెంకటేశ్ పేర్కొన్నారు.

ఆకస్మిక తనిఖీ

తాడూరు: విద్యార్థుల సామర్థ్యాలనుగుణంగా బోధించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎండీ షర్ఫుద్దీన్, స్టాటిస్టికల్ కో ఆర్డినేటర్ మురళీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మేడిపూర్ ఉన్నత పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎన్‌పై ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఆయన వారు ఆకస్మికంగా సందర్శించారు. మూల్యాంకనం, విద్యాబోధనపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థుల వివరాలను ఐఎస్‌ఎంఎస్ యూడైస్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ నోడల్ అధికారి తిరుపతయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

ఊర్కొండ: పారిశుద్ధ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఎంపీడీఓ ప్రభాకర్ అన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం మండలంలోని మాదారంలో డ్రైడే నిర్వహించారు. పారిశుద్ధ్యంపై గ్రామాల్ల ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఎంపీఓ వెంకటేష్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది ప్రసాద్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి గ్రామానికి చెందిన మహబూబ్ అలీ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, డైరెక్టర్ రాజు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం

అచ్చంపేట రూరల్: రైతులు, వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా రైతులను నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తామని ట్రాన్స్‌కో ఏఈ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం సింగారం శివారులో ఏర్పాటు చేయబోయే సబ్‌స్టేషన్ కోసం స్థల పరిశీలన చేశారు. నారమ్మ, అంజి, సువాలి, శంకర్, లక్ష్మమ్మ, అంతయ్య, లైన్‌మెన్ శంకర్, పాల్గొన్నారు.


స్థల పరిశీలన చేస్తున్న ట్రాన్స్‌కో ఏఈ ఆంజనేయులు